సిరిసిల్ల డివిజన్ విద్యుత్ వినియోగదారుల సంక్షేమ సంఘం
SIRCILLA DIVISION ELECTRICITY CONSUMERS WELFARE SOCIETY
(రి.నెం. 471/2016)
ఇ.నెం. 8-6-24/1 నెహ్రూనగర్, సిరిసిల్ల - 505 301, జి॥ కరీంనగర్ (టి.ఎస్)
Fight for Right

Ref. No.

Date 07.05.2026

## తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (TGERC) కి సమగ్ర అభ్యంతరాల పత్రం

శ్రీయుత గౌరవనీయులైన

తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ చైర్మన్ / కమిషన్ (TGERC)

హైదరాబాద్ గారికి.

ఆర్యా!

విషయం:- O.P. No. 08 of 2026 బహిరంగ ప్రకటనపై అభ్యంతరాలు - సిరిసిల్ల సెస్ సంస్థ (CESS) లోని రూ. 41 కోట్ల 78 లక్షల ప్రైవేటు పవర్లూమ్ యజమానుల నుండి విద్యుత్ బకాయిలు మరియు ప్రభుత్వం నుండి రావాల్సిన రూ. 787 కోట్ల బకాయిలను తేల్చకుండా TGNPDCLలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలు చేస్తున్న అభ్యంతరాలు.

@@@@@

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని విద్యుత్ వినియోగదారుల తరపున, 10 ఏప్రిల్ 2026 నాటి పత్రికా ప్రకటనపై మా తీవ్ర అభ్యంతరాలను ఈ క్రింది లీగల్ మరియు ఆర్థిక పాయింట్ల ద్వారా తెలియజేస్తున్నాము.

**1. ప్రభుత్వ బకాయిల గండి :**

రూ. 787 కోట్లు సిరిసిల్ల సెస్ (CESS) సంస్థకు తెలంగాణ ప్రభుత్వం నుండి వివిధ పథకాలు, సబ్సిడీల కింద సుమారు రూ. 787 కోట్లు బాకీ రావాల్సి ఉన్నది. ఈ సొమ్మును తెలంగాణ ప్రభుత్వం చెల్లించకుండా సెస్ సంస్థను కావాలనే నష్టాల్లోకి నెట్టి, ఇప్పుడు ఆర్థిక సంక్షోభం సాకుతో విలీనం చేయడం సహకార స్ఫూర్తికి విరుద్ధం. **ఆర్టికల్ 14** ప్రకారం ఇది వివక్షాపూరిత చర్యలు.

**2. హైకోర్టు తీర్పుల ఉల్లంఘన రూ. 41 కోట్ల 78 లక్షల కుంభకోణం :**

127 మంది సంపన్న SSI యూనిట్ల పవర్లూమ్ కార్ఖానాల (మరమగ్గాల) యజమానులు చెల్లించాల్సిన ఫిబ్రవరి, 2026 సం. వరకు రూ. 41 కోట్ల 78 లక్షల బ్యాక్ బిల్లింగ్ విద్యుత్ బకాయిలను వసూలు చేయాలని గౌరవ హైకోర్టు సింగిల్ బెంచ్ WP.NO. 33733 /2023 రోజున మరియు తెలంగాణ గౌరవ హైకోర్టు డివిజన్ బెంచ్ రోజున WA. No. 767/2025 స్పష్టమైన తీర్పులు ఇచ్చియున్నారు. ఈ భారీ బకాయిలను వసూలు చేయకుండా విలీనం చేస్తే, ఈ భారం సామాన్య విద్యుత్తు వినియోగదారులపై పడుతుంది. ఇది నేరుగా 'కోర్టు ధిక్కరణ' (Contempt of Court) కిందకు వస్తుంది.

సిరిసిల్ల డివిజన్ విద్యుత్ వినియోగదారుల సంక్షేమ సంఘం
SIRCILLA DIVISION ELECTRICITY CONSUMERS WELFARE SOCIETY
(రి.నెం. 471/2016)
ఇ.నెం. 8-6-24/1, విద్యానగర్, సిరిసిల్ల - 505 301, జి॥ కరీంనగర్ (టి.ఎస్)
Fight for Right

Ref. No.                                                                 Date 07.05.2026

3. వందల కోట్ల ఆస్తుల అన్యాక్రాంతం :

గత 56 ఏళ్లుగా సెస్ సంస్థ సమకూర్చుకున్న ట్రాన్స్ఫార్మర్లు, మెయిన్ విద్యుత్ స్తంభాలతో లైన్లు, భూములు, భవనాల విలువ నేటి మార్కెట్ ధర ప్రకారం కొన్ని వందల కోట్లలో ఉంటుంది. ఈ ఆస్తులను ఇండిపెండెంట్ ఆడిట్ (Independent Audit) చేయకుండా, కేవలం లైసెన్స్ సవరణ ద్వారా TGNPDCL కి కట్టబెట్టడం వాటాదారుల (Members) ఆస్తిని హరించడమే అవుతుంది.

4. సహకార చట్టం 1964 ఉల్లంఘన :

సెస్ ఒక సహకార సంస్థ, సంస్థ విలీనం లేదా రద్దు విషయంలో జనరల్ బాడీ (General Body) ఆమోదం లేకుండా ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం సహకార చట్టంలోని నిబంధనలకు విరుద్ధం అవుతుంది.

5. అసంబద్ధమైన ప్రజాభిప్రాయ సేకరణ :

సెస్ సంస్థ యొక్క ఆర్థిక స్థితిగతులు, బకాయిల వివరాలు మరియు విలీనం తర్వాత టారిఫ్ ఛార్జీలపై వైట్ పేపర్' (White Paper) విడుదల చేయకుండా ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా ప్రజలను తప్పుదోవ పట్టించడమే అవుతుంది.

6. సభ్యుల వాటాదనంతో నెలకొల్పుకున్న సెస్ సంస్థ :

సిరిసిల్ల నియోజకవర్గం, వేములవాడ నియోజక వర్గం, ఈ రెండు నియోజకవర్గాలలో 13 మండలాల ఉన్నాయి. 13 మండలాలలో 253 గ్రామాలు ఉన్నాయి ఈ గ్రామాలలో కరెంటు మీటర్లు కనెక్షన్లు కలిగి ఉన్న విద్యుత్తు వినియోగదారులు మొత్తం 3,41,000 మంది సభ్యులు సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘంలో వాటాదారులు మరియు హక్కుదారులు, విద్యుత్తు కనెక్షన్లు కలిగి ఉన్న ప్రజల నుండి తెలంగాణ రాష్ట్ర ERC కమిషన్ వారు ఎలాంటి అభ్యంతరాలు స్వీకరించకుండా, సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయకుండా, సభ్యులకు వచ్చే వాటాధనము వాళ్లకు ఇవ్వకుండా తొందరపడి CMD TGNPDCL లో విలీనం చేయడం సరైన సమయము కాదు అని తమరికి మనవి చేయుచున్నాము.

మా విన్నపం:

- విలీనానికి ముందే ప్రభుత్వం నుండి సిరిసిల్ల సెస్ సంస్థకు రావలసిన విద్యుత్తు బకాయిలు రూ. 787 కోట్లను సెస్ ఖాతాలో జమ చేయాలి.
- హైకోర్టు తీర్పు ప్రకారం సంపన్న వ్యాపారుల నుండి రూ. 41 కోట్ల 78 లక్షల విద్యుత్ బకాయిలను తక్షణమే రికవరీ చేయాలి.

సిరిసిల్ల డివిజన్ విద్యుత్ వినియోగదారుల సంక్షేమ సంఘం
SIRCILLA DIVISION ELECTRICITY CONSUMERS WELFARE SOCIETY
(రి.నెం. 471/2016)
ఇ.నెం. 8-6-24/1, [illegible], సిరిసిల్ల - 505 301, జి॥ కరీంనగర్ (టి.ఎస్)
Fight for Right

Ref. No.　　　　　　　　　　　　　　　　　　　　　　Date 07.05.2026

- సంస్థ ఆస్తులపై మరియు గత 8 ఏళ్ల నిర్వహణపై ఫోరెన్సిక్ ఆడిట్ జరిపించాలి.
- ఈ అంశాలపై ERC కమిషన్ వారు సిరిసిల్లలోనే ప్రత్యక్ష బహిరంగ విచారణ (Public Hearing) నిర్వహించాలి.

అయ్యా, ఈ పాయింట్లపై స్పష్టత వచ్చే వరకు O.P. No. 08 of 2026 ప్రక్రియను నిలిపివేయాలని కోరుతున్నాము. లేని పక్షంలో ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మేము ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాము అని సవినయముగా తమరికి మనవి చేయుచున్నాము.

ధన్యవాదాలతో..........

ఇట్లు

Ch. Prakash 07/05/26

చిమ్మని ప్రకాష్( అధ్యక్షులు)

సిరిసిల్ల డివిజన్ విద్యుత్ వినియోగదారుల సంక్షేమ సంఘం, సిరిసిల్ల,

రాజన్న సిరిసిల్ల :జిల్లా(TG)

సెల్:8099994020